క్లుప్తంగా

రేపు ప్రజలందరూ చేనేత వస్త్రాలు ధరించాలి

యాదమరి: మండలంలోని ప్రజలందరూ చేనేత దుస్తులు ధరించాలని యాదమరి తహసీల్దార్ హనుమంతు కోరారు. ఆయన శనివారం సాయంత్రం మీడియాతో మాట్లాడుతు సోమవారం జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా మండలంలోని ప్రజలందరూ చేనేత దుస్తులు ధరించాలని కోరారు. ఈ మేరకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. దీంతోపాటు అక్టోబర్ 2న 'ఆడుదాం ఆంధ్రా' టోర్నమెంట్‌కు సంబంధించి మస్కట్, లోగోను రూపొందించవచ్చని వెల్లడించారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరాజ్ పాల్గొన్నారు.

రేపు చేనేత దినోత్సవం

గుడిపాల: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా సోమవారం చేనేత వస్త్రాలను అందరూ ధరించాలని తహసీల్దార్ బాబూరాజేంద్రప్రసాద్ తెలిపారు. భారత స్వాతంత్ర్యోద్యమంలో భాగంగా 1905 ఆగస్టు 7న కోల్‌కతాలో విదేశీ వస్త్రాలను బహిష్కరించి దేశీయ ఖాదీ ఉత్పత్తులు ధరించాలంటూ ఉద్యమకారులు పిలుపునిచ్చారన్నారు. నాటి గుర్తుగా ఆగస్టు 7ను జాతీయ చేనేత దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ మేరకు మండలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు చేనేత వస్త్రాలను ధరించాలని కోరారు.

వైభవంగా మారెమ్మ జాతర



గ్రామోత్సవంలో మారెమ్మ

బంగారుపాళెం: మండల కేంద్రంలోని ఎస్సీకాలనీలో శుక్రవారం రాత్రి మారెమ్మ జాతర కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. జాతరలో భాగంగా ఆలయంలో రాత్రి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మారెమ్మ ఉత్సవ విగ్రహాన్ని ట్రాక్టర్‌పై కొలువుదీర్చి గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు వల్లెమ్మ, శారద, కమారి, భువనేశ్వరి, రాజయ్య, దాము, దేవయ్య, నవీన్, ప్రభు, పరంధామ, ప్రకాష్, రవి, కర్తీక్, సేటు, హరి సురేష్, ధనశేఖర్, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఆడిజాతర



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

చిత్తూరు రూరల్: ఆడి నెలను పురస్కరించుకుని చిత్తూరు నగరం ఎస్టేట్‌లోని ఆటోనగర్‌లో శనివారం నాగాలమ్మ జాతరను ఘనంగా నిర్వహించారు. నడివీధిలో కొలువుదీరిన అమ్మవారికి ఉదయం నుంచి రాత్రి వరకు విశే ష పూజలు చేశారు. ఆలయ ఆవరణలోని పుట్టకు పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

కావడి చెల్లింపులు



తవణంపల్లె: మండలంలోని మత్యం క్రాస్‌కు చెందిన ఎగువ వెంకటాపురంలో భక్తులు సుబ్రమణ్యం స్వామికి కావడి మొక్కులు చెల్లించారు. గ్రామంలో శనివారం సత్యమ్మకు పూజలు చేశారు. గుడిలో కావళ్లకు అభిషేకం, ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహించారు. సాయంత్రం భక్తులు బస్సులో తిరుత్తణి బయలుదేరారు.

రంకెలేసిన కోడెగిత్తలు



యాదమరి: మండలంలోని కొటాల గ్రామంలో శనివారం కోడెగిత్తలు రంకెలేస్తూ పరుగులు తీశాయి. ముత్యాలమ్మ జాతర సందర్భంగా ఉదయం ఆలయంలో అంబలిపోసి, పొంగళ్లు పెట్టి అమ్మవారికి నైవేద్యం సమర్పించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఎద్దపందాల్లో పలు రాష్ట్రాల నుంచి వచ్చిన కోడెద్దులు రంకెలేస్తూ పరుగులు తీశాయి. ముందుగా పరుగులు తీసిన ఎద్దులకు బహుమతులు ప్రధానం చేశారు.

రేపు ఓబీసీ మహాసభ

చిత్తూరు రూరల్: తిరుపతిలో ఓబీసీ మహాసభను సోమవారం నిర్వహించనున్నట్లు ఏపీ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు జ్ఞానజగదీష్ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జాతీయ ఓబీసీ మహా సంఘ్, ఆల్ ఇండియా బీసీ ఫెడరేషన్, తెలంగాణ బీసీ వెల్ఫేర్ అసోసియేషన్, బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ ఓబీసీ మహాసభను తిరుపతిలో నిర్వహించనున్నట్లు చెప్పారు. పార్టీలకు అతీతంగా చేపడుతున్న ఈ బృహత్తర ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

చిత్తూరు: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద ఆధ్వర్యంలో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయానందరెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ చేస్తున్న నాయకులు







ప్రభుత్వ ఆస్పత్రి ముందు చంద్రబాబు బొమ్మకు వేసిన చెప్పుల దండ

బంద్ సంపూర్ణం

తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రాజెక్టుల సందర్శన పేరుతో శుక్రవారం అల్లర్లు సృష్టించిన నేపథ్యంలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు శనివారం బంద్ శాంతియుతంగా నిర్వహించాయి. చిత్తూరు నియోజకవర్గంలో వ్యాపారులు స్వచ్ఛందంగా దుకాణాలు మూసివేశారు. ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, మేయర్ అముద ఆధ్వర్యంలో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి ఎదురుగా బాబు దిష్టిబొమ్మకు చెప్పుల హారం వేసి నిరసన తెలిపారు.

- స్వచ్ఛందంగా దుకాణాల మూసివేత
- చంద్రబాబు దిష్టిబొమ్మల దహనం
- వైఎస్సార్‌సీపీ శ్రేణుల ర్యాలీలు

చిత్తూరు కార్పొరేషన్/రూరల్: పుంగనూరులో టీడీపీ విధ్వంసకాండకు నిరసనగా శనివారం చిత్తూరు జిల్లా బంద్‌కు వైఎస్సార్‌సీపీ పిలుపునిచ్చింది. ఈ మేరకు చిత్తూరు నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు నిర్వహించిన బంద్ సంపూర్ణంగా ముగిసింది. వైఎస్సార్‌సీపీ నాయకులు శాంతియుతంగా నిరసన తెలిపి, చంద్రబాబు దిష్టిబొమ్మలను దహనం చేశారు. వ్యాపారులు దుకాణాలను స్వచ్ఛందంగా మూసివేశారు. ఆర్టీసీ బస్సులు డిపోలకు పరిమితమయ్యాయి. ప్రభుత్వ కార్యాలయాలు మూతపడ్డాయి.

పక్కాప్లాన్‌తోనే దాడులు..

ప్రశాంతంగా ఉన్న చిత్తూరు జిల్లా చంద్రబాబు రాకతో శుక్రవారం బ్లాక్‌డేగా మారిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. పుంగనూరు ఘటన పక్కాప్లాన్‌తో చేశారని చెప్పారు. జిల్లాలో మంత్రి పెద్దిరెడ్డికి ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ఇలాంటి దాడులకు తెగబడుతున్నారని దుయ్యబట్టారు. పోలీసులపై దాడి చేయించడం అప్రజాస్వామ్యమన్నారు. ఇంత జరిగినా ఎక్కడ వైఎస్సార్‌సీపీ నేతలు కానీ, పోలీసులు కానీ సంయమనం కోల్పోలేదన్నారు. జగనన్న పాలనలో పెద్దిరెడ్డి నాయకత్వంలో అభివృద్ధి పరుగులు తీస్తోందన్నారు. అనంతరం ఆర్టీసీ కొత్తబస్టాండ్ నుంచి నగరంలో ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి ర్యాలీ చేశారు. మార్కెట్‌లో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనంచేశారు. కార్యక్రమంలో నగర మేయర్ అముద, చుడా చైర్మన్ పురుషోత్తంరెడ్డి, మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ జ్ఞానజగదీష్, టౌన్‌బ్యాంక్ చైర్మన్ రామ్‌గణేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ రాహుల్‌రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు లీనారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ భాస్కర్, కార్పొరేటర్ హరిణిరెడ్డి, నవీన్, చల్లాముత్తు, రాయల్‌కుట్టి, మురళీ, కో ఆప్షన్ మెంబర్ కోలాకిరణ్, నాయకులు వినాయకబాలాజీ, ఎల్‌బీఐ లోకేష్‌రెడ్డి, కుమార్, త్యాగ, రమణ, నారాయణ, శేఖర్, సయ్యద్, కిషోర్, హరి, చిట్టి తదితరులు పాల్గొన్నారు.



గుడిపాల: చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై బంద్ చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

ఫ్యాక్షనిజానికి తెరలేపారు

జిల్లాలో ఫ్యాక్షన్ రాజకీయాలకు బాబు తెరలేపుతున్నారని ఆర్టీసీ వైస్ చైర్మన్ ఎంసీ విజయానందరెడ్డి తెలిపారు. మదనపల్లె నుంచి గొడవలు మొదలుపెట్టి పుంగనూరులో విధ్వంసం చేశారన్నారు. ఆయన ఎన్నడూ లేని విధంగా చిల్లర రౌడీలను తెప్పించుకొని బాబు పోలీసులపై దాడులు చేయించడం సరికాదన్నారు. పార్టీ కార్యకర్తలు శాంతియుతంగా బంద్ నిర్వహించినట్లు చెప్పారు. తొలుత ప్రభుత్వ ఆస్పత్రి వద్ద చంద్రబాబు దిష్టిబొమ్మకు చెప్పుల దండవేసి దహనం చేశారు. తొలుత విజయానందరెడ్డి నివాసం నుంచి 200 పైగా బైక్‌లతో నగరంలో ర్యాలీ నిర్వహించారు. గాంధీవిగ్రహం వద్ద నుంచి పురవీధుల్లో వందలాది మందితో పాదయాత్ర నిర్వహించారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిబిరంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రవాస భారతీయుల వ్యవహారాల సలహాదారుడు జ్ఞానేంద్రరెడ్డి, డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, కార్పొరేటర్ ఇందు, సహదేవ్, సునీత, మధురెడ్డి, భాగ్యలక్ష్మి, బాబు, రెడ్డెప్ప, శశి, కో–ఆప్షన్ మెంబర్లు అను, చందు, జెడ్పీటీసీ బాబునాయుడు, ఎంపీటీసీ గోళ్ల హరిప్రసాద్‌చౌదరి, సర్పంచ్ మధుసూదన్ రాయల్, నేతలు కేపీ శ్రీధర్, అన్బు, భూపేష్ గోపినాథ్, అంజలిరెడ్డి, దళవాయి శివకుమార్, మాపాక్షి మోహన్, అమరా, శివారెడ్డి, బబ్లూ, అల్తాఫ్‌కౌసర్, ప్రకాష్, రాజేష్‌రెడ్డి, చక్రి, బాలసుబ్రమణ్యం, కుమారస్వామి, మురళీరెడ్డి, శరవణ, ప్రసన్న, చాన్‌బాషా, రమేష్, జగ్గా తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా బంద్

గుడిపాల: మండల కేంద్రంలోని చెన్నై–బెంగళూరు జాతీయ రహదారిపై ఎంపీపీ ప్రసాద్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకుడు రూపేష్ ఆధ్వర్యంలో శనివారం బంద్ ప్రశాంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు జనార్దన్, నాయకులు రజినీకాంత్, శ్రీధర్‌రెడ్డి, శిలంబరసన్, సాయి, రెడ్డెప్ప, రవీంద్రారెడ్డి, దయానందరెడ్డి, వెంకటేష్ రెడ్డి, జయకోడి, సూరి, రవి, కారిమేఘన్, మనోహర్‌రెడ్డి, గుణవతి, సురేంద్రారెడ్డి, బాబుతో పాటు కార్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

చిత్తూరు మండలంలో..

చిత్తూరు రూరల్: చిత్తూరు మండలంలో శుక్రవారం బంద్ ప్రశాంతంగా జరిగింది. స్వచ్ఛంధంగా ఫ్యాక్టరీలు, దుకాణాలు, కార్యాలయాలు మూతపడ్డాయి. బంద్ ప్రభావంతో భారీ వాహనాలు అక్కడికక్కడే నిలిచిపోయాయి. అత్యవసర సేవలకు మాత్రం మినహాయింపు ఇచ్చారు.

ఆర్టీసీలో బంద్ ప్రభావం ఇలా...

బంద్ నేపథ్యంలో చిత్తూరు నగరంలోని రెండు డిపోల బస్సులు కదల్లేదు. శుక్రవారం రాత్రి 11 గంటలకే ఆర్టీసీ అధికారులు బస్సుల రాకపోకలను నిలిపేశారు. శనివారం ఉదయం నుంచి బస్సులన్నీ గ్యారేజీలకు పరిమితమయ్యాయి. దీంతో చిత్తూరు ఆర్టీసీ బస్టాండు నిర్మానుష్యంగా కనిపించింది. బంద్ ప్రశాంతంగా ముగియడంతో బస్సులు డిపో గ్యారేజీ నుంచి కదిలాయి.



చిత్తూరు డిపోలో నిలిచిన బస్సులు

వైభవంగా ద్రౌపదీదేవి కల్యాణం



ద్రౌపదీదేవి కల్యాణోత్సవంలో అర్చకులు, ఉభయదారులు, భక్తులు

తవణంపల్లె: మండలంలోని గాజులపల్లెలో మహాభారత యజ్ఞం కార్యక్రమంలో భాగంగా శనివారం ద్రౌపదీదేవి కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ద్రౌపదీదేవి సమేత ధర్మరాజులు, భీముడు, అర్జునుడు, నకుల సహదేవుల విగ్రహాలకు ఉభయదారులతో అభిషేకం పూజలు నిర్వహించారు. అర్చకులు ద్రౌపదీదేవికి, పాండవులకు సంప్రదాయ పద్ధతిలో కల్యాణం నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మ వారి కల్యాణాన్ని తిలకించి పునీతులయ్యారు. భాగవతార్ వరలక్ష్మి హరికథా గానం ఆకట్టుకుంది.

ఇంటింటికీ మెరుగైన వైద్య సేవలు







ఐరాల: వైద్య సేవలందిస్తున్న డాక్టర్ పూర్ణలత, తవణంపల్లె: రోగులను పరీక్షిస్తున్న డాక్టర్ ధాత్రేయచౌదరి, గుడిపాల: వైద్యసేవలందిస్తున్న డాక్టర్ హరి

ఐరాల: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంతో నిరుపేదలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని స్థానిక పీహెచ్‌సీ డాక్టర్ పూర్ణలత అన్నారు. మండలంలోని పేరయ్యగారిపల్లెలో శనివారం ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. 104 వైద్య శిబిరంలో 80 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భిణులు, బాలింతలు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు నిర్వహించారు. సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ సుధాకర్, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

టి.పుత్తూరులో ఫ్యామిలీ ఫిజీషియన్

తవణంపల్లె: ఫ్యామిలీ డాక్టర్‌తో ఇంటింటికీ వైద్యం అందిస్తున్నామని వైద్యాధికారి ధాత్రేయచౌదరి తెలిపారు. మండలంలోని టి.పుత్తూరు, పైమాఘంలో ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమం నిర్వహించారు. టి.పుత్తూరులో ధాత్రేయచౌదరి, పైమాఘంలో డాక్టర్ వినయ్‌కుమార్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. గర్భవతులు, బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులకు పరీక్షలు చేసి సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎంఎల్‌హెచ్‌పీలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటివద్దకే వస్తున్నాం

గుడిపాల: వైద్యసేవలు అందించేందుకు ఇంటి వద్దకే వస్తున్నామంటూ పీహెచ్‌సీ వైద్యాధికారి హరి అన్నారు. ఆయన శనివారం బసవాపల్లె గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం నిర్వహించారు. మంచాన పడ్డ రోగులకు ఇంటివద్దకే వెళ్లి వైద్య సేవలందించారు. అనంతరం బీపీ, షుగర్ వ్యాధిగ్రస్తులతో పాటు గర్భవతులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది రోస్లిన్, నిత్య, కోమల, పంకజ, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఓటమి భయంతోనే చంద్రబాబు విధ్వంసం

బంగారుపాళెం: ఓటమి భయంతోనే చంద్రబాబు విధ్వంసకాండకు తెగబడ్డారని పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్ బాబు విమర్శించారు. మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన బంద్‌కు సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పుంగనూరులో చంద్రబాబు పక్కా ప్లాన్‌తోనే టీడీపీ కార్యకర్తలచేత పోలీసులపై దాడులు చేయించారని చెప్పారు. కుప్పంలో ఓటమి భయం పట్టుకోవడంతో బాబు ఇలాంటి నీచరాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ప్రశాంతంగా ఉన్న చిత్తూరు జిల్లాలో అల్లర్లు సృష్టిస్తున్నారని విమర్శించారు. చంద్రబాబుకు ధైర్యం ఉంటే పుంగనూరులో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై పోటీ చేసి గెలవాలని సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో చంద్రబాబుకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు.



బంగారుపాళెం: మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఎంఎస్ బాబు



యాదమరి: బంద్‌లో పాల్గొన్న వైఎస్సార్ సీపీ శ్రేణులు, జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి

బంగారుపాళెంలో బంద్ ప్రశాంతం

మండల కేంద్రంలో పార్టీ మండల కన్వీనర్ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీ నాయకులు బంద్ పాటించారు. నాలుగు రోడ్ల కూడలి వద్ద చెన్నై–బెంగళూరు రహదారిపై బైఠాయించి, చంద్రబాబు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పాలఏకరి కార్పొరేషన్ చైర్మన్ కుమార్‌రాజా, వైస్ ఎంపీపీ శిరీష్‌రెడ్డి, జెడ్పీటీసీ సోమశేఖర్, జిల్లా పార్టీ కార్యదర్శులు శరత్‌రెడ్డి, ప్రకాష్‌రెడ్డి, ఏఎంసీ ఉపాధ్యక్షుడు సర్దార్, ఈడిగ, వడ్డెర, కురబ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్లు ఎల్లప్ప, మొగిలీశ్వర్, అమరనాథ్, సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు కిషోర్, జిల్లా యూత్ ఉపాధ్యక్షుడు మహేంద్ర పాల్గొన్నారు.

కాణిపాకం(యాదమరి): కాణిపాకం పంచాయతీ అగరంపల్లె వద్ద కాణిపాక ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఉనికి కోసం చంద్రబాబు ఇలాంటి నీచ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపీనాథ్, సాగర్ రెడ్డి పాల్గొన్నారు.

తవణంపల్లెలో...

తవణంపల్లె: టీడీపీ నాయకుల రౌడీయిజాన్ని నిరసిస్తూ శనివారం మండలంలోని ఐరాల క్రాస్‌లో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సి. హరిరెడ్డి ఆధ్వర్యంలో బంద్ నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు రోడ్డుపై బైటాయించారు. దీనికి హాజరైన పూతలపట్టు ఎమ్మెల్యే ఎం.ఎస్.బాబు సంఘీభావం తెలిపారు. ఎమ్మెల్యే ఆధ్వర్యంలో మానవహారం నిర్వహించారు. అనంతరం చంద్రబాబు దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి దహనం చేశారు. కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ హరికృష్ణారెడ్డి, ఐరాల మండల పార్టీ కన్వీనర్ బుజ్జిరెడ్డి, పార్టీ నాయకులు గాంధీబాబు, సురేష్‌బాబురెడ్డి, రమణారెడ్డి, మధుకుమార్, పరమేశ్వరరెడ్డి, ప్రకాష్‌బాబురెడ్డి, రవిరెడ్డి, కిషోర్ రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, దూర్వాసులు రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ధనంజయరెడ్డి, సుకేష్‌రెడ్డి, సాయిరెడ్డి, రవిప్రసాద్, డేవిడ్, మురుగన్, జయప్రకాష్‌రెడ్డి, పాలాక్షిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, యూత్ సభ్యులు, కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

ఐరాల మండలంలో..

ఐరాల: చంద్రబాబు రెచ్చగొట్టే వ్యాఖ్యలు మానుకోవాలని పార్టీ మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి హితవు పలికారు. శనివారం మండల వ్యాప్తంగా ఆయన ఆధ్వర్యంలో నాయకులు శాంతియుతంగా బంద్ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ మోహన్, కాణిపాకం ఆలయ చైర్మన్ మోహన్‌రెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు దేవేంద్రరెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబుకు ఇక రాజకీయ సమాధి

యాదమరి: చంద్రబాబుకు ఇక రాజకీయ సమాధి తప్పదని జెడ్పీ వైస్ చైర్మన్ ధనంజయ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వైఎస్సార్‌సీపీ నాయకులు నిరసన చేపట్టారు. ఇందులో పాల్గొన్న జెడ్పీ వైస్ చైర్మన్ మాట్లాడుతూ ఎన్నికలు దగ్గర పడుతున్న నేపథ్యంలో ప్రశాంతతను భగ్నం చేసేందుకు చంద్రబాబు ఇలాంటి దాడులకు తెగబడుతున్నారని విమర్శించారు. అంతా ప్రజలు గమనిస్తున్నారని, ఎన్నికల్లో కచ్చితంగా తగిన బుద్ధి చెపుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వైఎస్సార్‌సీపీ నాయకులు మనోహర్ రెడ్డి, కబీర్, రవీంద్రబాబు, చిన్నిరాజులు, పరంధామ గౌడ్ మనోహరన్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.



బంగారుపాళెం: చంద్రబాబు దిష్టిబొమ్మ శవయాత్రలో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు







అగరంపల్లె వద్ద ఆలయ చైర్మన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు, తవణంపల్లె: ఎమ్మెల్యే ఎంఎస్ బాబు ఆధ్వర్యంలో చంద్రబాబు దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు, ఐరాల: బంద్‌లో మండల కన్వీనర్ బుజ్జిరెడ్డి, నాయకులు